జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
మంగళవారం 12 ఆగస్టు 2025
పేజీలు : 10



# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్
- మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్
- రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
- మద్దూర్ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

# చిగురిస్తున్న ఆశలు?



**సోమవారం** నాడు త్యాగం చేసిన శ్రీశైలం ప్రాజెక్టులో ముంపుకు గురై సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు నేటికీ కష్టాలు తీరలేదు అని కొల్లాపూర్ నియోజకవర్గం మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితులుగా ఉన్న గ్రామాలకు ఏమిస్తే వాళ్ళ ఋణం తీర్చుకోవాలని సూచించారు శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులకు 98 జీవో ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవలసి ఉండే కానీ నెరవేరలేదని వారికి కనీసం కొంత మేరకు పంచాయతీ సెక్రెటరీ లేదా లస్కర్ ఉద్యోగాలు ఇవ్వాలని లేకపోతే 55 60 ఎ "మధ్యల గల వయసు ఉన్న వారికి ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారని అన్నారు

# ఆచారిని విమర్శించే స్థాయి ఆనంద్ కుమార్‌కు లేదు

- బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్
- పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తివి నీవు ఆచారి పై మాట్లాడడం హాస్యాస్పదం
- మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి




# నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

పిల్లలకు శరీరంలో ఏర్పడే నులిపురుగులు రక్తహీనతకు కారణమవుతాయని, కాబట్టి వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక మరికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు.

# ఆచారిని విమర్శించే స్థాయి ఆనంద్ కుమార్ కు లేదు

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్**

**పదవుల కోసం పార్టీలు మారే వ్యక్తివి నీవు ఆచారి పై మాట్లాడడం హాస్యాస్పదం**

**మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి**




**కల్వకుర్తి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** ఆచారిని విమర్శించే స్థాయి ఆనంద్ కుమార్ కు లేదని బేసరత్తుగా ఆచారి కి క్షమాపణ చెప్పాలని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మొగిలి దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గుర్రాల రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఆరో తారీఖున కల్వకుర్తి పట్టణంలో జరిగిన బిజెపి ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజ్ ఆచారి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆరు గ్యారెంటీల హామీలను ప్రజల సాక్షిగా నిలదీయడంతో రాబోయే స్థానిక ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి చెందుతుందని భయాందోళనలకు గురై కంగుతిన్న స్థానిక కాంగ్రెస్ నాయకుడు ఆనంద్ కుమార్ 45 ఏళ్లుగా ఒకే పార్టీ ఒకే జెండా ఒకే ఎజెండాతో పని చేస్తున్న ఉద్యమిస్తున్న తల్లోజ్ ఆచారిని ఆరుసార్లు ఓడిపోయామని బీసీ కమిషన్ మెంబర్ గా ఉండి ఏం చేశావని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఆచారి ఆరు సార్లు ఓడిపోయిన అంటున్న నువ్వు ఒకసారి వెనక్కు తిరిగి నీ వీపు నువ్వు చూసుకో మొదటిసారి కాటన్ మిల్ ఎలక్షన్లో చిత్తరంజన్ దాస్ కాళ్లు పట్టుకొని గెలిచావు గుర్తులేదా ఇప్పటికి 9సార్లు ఓడిపోయిన నీవు నీ చరిత్ర తెలుసుకో ఆరుసార్లు పార్టీలు మారిన చరిత్ర నీది బీసీ కమిషన్ ద్వారా ఏం న్యాయం చేశాడని ప్రశ్నించిన ఆనంద్ కుమార్ అసలు బీసీ కమిషన్ అంటే ఏంటో తెలుసా ఒక ఉన్నత విద్యావంతుడిని అని చెప్పుకుంటావు కదా బీసీ కమిషన్ కు నిధులు ఉండవని సంగతి నీకు తెలియదా. బిసి కమిషన్ అనేది కేవలం బీసీలకు న్యాయం చేయడానికి మాత్రమే ఏర్పడ్డ ఒక రాజ్యాంగ వ్యవస్థ అని నీవు తెలుసుకోవాలి. బీసీ కమిషన్ ద్వారా దక్షిణ భారత దేశంలో ఎంతోమంది బీసీ ఉద్యోగులకు బీసీ ప్రజలకు న్యాయం చేశాడన్న సంగతి మర్చిపోయావా మాట్లాడితే బీసీ బిడ్డ అని చెప్పుకుంటావు కదా కల్వకుర్తి పట్టణంలో గత 30 ఏళ్లు మీ రాజకీయ చరిత్రలో ఏ ఒక్కరికి ఏం చేశావో ఏ ఒక్క బీసీని ఉద్ధరించావో చూపిస్తావు పదవుల కోసం పార్టీలు మారే నీవు ఆచారిపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రశాంతమైన కల్వకుర్తిలో ఉద్దేశపూర్వకంగా చిచ్చులు పెట్టాలని చూస్తే మీ కుట్టిల రాజకీయాలు ఇక చెల్లవని వాక్యానించారు. వెంటనే ఆచారికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు గన్నోజ్ బాబీదేవ్, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, రాఘవేందర్ గౌడ్, శేఖర్ రెడ్డి, నరసింహ, రవి గౌడ్ సురేందర్ గౌడ్, గంగాధర్, అరవింద్ రెడ్డి శ్రీకాంత్ బిజెపి నాయకులు ఉన్నారు.

## మంత్రి పదవి ముఖ్యం కాదు..

## అవినీతి రహిత పాలన అందించాలి

**మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

**హైదరాబాద్ :** మంత్రి పదవి ఇస్తామన్న హామీని అధిష్ఠానం అమలు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. మంత్రి పదవి హామీ వాస్తవమేనని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారని అన్నారు. భట్టి విక్రమార్క వ్యాఖ్యలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్పందించారు. రాష్ట్ర ముఖ్యనేతలు అడ్డుకుంటూ, అవమానిస్తున్నారన్న వాస్తవాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించిన భట్టికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదని, తెలంగాణ సమాజ ఆకాంక్షలు నెరవేర్చేలా పాలన ఉండాలని ఆశిస్తున్నాని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన అందించాలని కోరుతున్నానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

## సివిల్స్‌కు సన్నద్ధమయ్యే వారికి సాయం చేస్తాం : భట్టి

**హైదరాబాద్:** రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం ద్వారా సాయం అందిస్తున్నామని తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. సివిల్స్ కు సన్నద్ధమయ్యే వారికి ఎంతో కొంత సాయం చేయాలని అన్నారు. ప్రజాభవన్ రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం ద్వారా చెక్కుల పంపిణీ చేశారు. సివిల్స్- 2025 మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులకు రూ. లక్ష చెక్కుల పంపిణీ అందజేశారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సివిల్స్- 2024 విజేతలకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి భట్టి విక్రమార్క, కోమటి రెడ్డి వెంకటరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మీరు ముందుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సాయం అందించడానికి సిద్ధంగా ఉందని తెలియజేశారు. విజయవంతంగా రెండో సంవత్సరం ఈ పథకం అమలు చేస్తున్నామని, రూ. లక్ష చెక్కును అభ్యర్థులకు అందిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఇంజనీరింగ్ క్లాసులు ప్రారంభం

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈఏపీసెట్ కౌన్సెలింగ్ పూర్తయ్యింది. బీటెక్‌లో కోర్సులు, సిలబస్ నవీకరణకు సంబంధించి జేఎన్‌టీయూ రెగ్యులేషన్-2025ను జేఎన్‌టీయూ ఇటీవల జరిపిన సమావేశంలో అధికారులు ఆమోద ముద్ర వేశారు. అన్ని యూజీ, పీజీ కోర్సులకు సంబంధించి సిలబస్‌లో మార్పులు, కోర్సు అమరిక (స్ట్రక్చర్) మునుపటిదాపై ఇందులో చర్చించారు. రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన ఇంజనీరింగ్ కాలేజీల నుంచి సూచనలు స్వీకరించి, సిద్ధం చేసిన తుది నివేదికను అకడమిక్ అండ్ ప్లానింగ్ విభాగం సమావేశంలో సమర్పించారు.ఈ సమావేశంలో తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలను అధికారులు ఆమోద ముద్ర వేశారు. ఈ విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ ఫస్ట్ ఇయర్‌లో ప్రవేశాలు పొందిన విద్యార్థులకు సోమవారం నుంచి క్లాసులు ప్రారంభమయ్యాయి. జేఎన్‌టీయూహెచ్‌లో పార్ట్‌టైం పీహెచ్‌డీ కోర్సులకు సెప్టెంబరు 12వ తేదీ నుంచి 14 వరకు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 1200 మంది ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకున్నారు.దేశవ్యాప్తంగా ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీలు తదితర విద్యాసంస్థల్లో 2025-26 విద్యా సంవత్సరానికి తొలి విడత సీట్ల కేటాయింపు పూర్తయ్యింది. ఈ మేరకు సెంట్రల్ సీట్ అలకేషన్ బోర్డు (సీశాబ్) సీట్లు కేటాయించింది. జోసా కౌన్సెలింగ్ తర్వాత దాదాపు 13,727 సీట్లు మిగిలిపోయాయి. అందులో ఎన్ఐటీల్లో 4,500, ట్రిపుల్ ఐటీల్లో 3 వేల వరకు సీట్లు ఉన్నాయి. మిగిలినవి స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ (స్పా), కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో నడిచే ఇతర సాంకేతిక విద్యా సంస్థల్లో ఉన్నాయి. వాటిని భర్తీ చేసేందుకు సీశాబ్ 3 విడతల్లో కౌన్సెలింగ్ నిర్వహిస్తోంది. అయితే తాజాగా నిర్వహించిన తొలి విడతలో అన్ని సీట్లను కేటాయించినట్లు సమాచారం. ఈ కోటాలో 1,595 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 1,515 మందికి సీట్లు కేటాయించినట్లు సీశాబ్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఉమామహేశ్వర్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు.

## పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ

**స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**




**కల్వకుర్తి,ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనం, జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో సైన్స్ ల్యాబ్ అదనపు భవనం నిర్మాణం 13.5 లక్షలు 2 లక్షల రూపాయలతో జిల్లా పరిషత్ హైస్కూల్లో ఐమాక్స్ లైటు ప్రారంభించారు. 10 లక్షల రూపాయలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమి పూజ చేశారు. నూతనంగా మంజూరైన132 కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం పేదల పట్ల తీవ్ర అన్యాయం చేసిందని పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో అధికారంలో ఉండి ఒక కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదని పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకొని వారి సమస్యలు పరిష్కారానికి నడుము బిగించిందన్నారు ఆహార భద్రతతో పాటు రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. వట్టెం రిజర్వాయర్ తో మార్చాల, జిల్లెల్ల, యంగంపల్లి, గ్రామాలకు సాగునీరు అందిస్తున్నారు. నూతనంగా మరో 15 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైతి విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖరెడ్డి, మాజీ వార్డు సభ్యులు భారతమ్మ, భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మారెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిజాముద్దీన్, సుధాకర్ రెడ్డి, రామచంద్రయ్య గౌడ్,మేకల పాండు, దున్న రవి, యువజన నాయకులు జంగయ్య గౌడ్, కుమార్, మేకల స్వామి, శ్రీశైలం, ప్రేమ్ కుమార్, సందీప్, శశి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా టై బెల్టులు వితరణ

**కీ. శే గట్టపోల్ల వెంకటయ్యలి గారి జ్ఞాపకార్థం**



**నర్వ ఆగస్టు11(ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండలం జంగం రెడ్డి పల్లె గ్రామానికి చెందిన కీర్తిశేషులు గట్టపోల్ల వెంకటయ్య, జ్ఞాపకార్థం సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు భార్గవి, శ్రీనివాసులు, జ్యోతి రాము లు సోమవారం ఉందేకుడు గ్రామం మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 150 మందికి టై బెల్టులను ఉచితంగా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రామ్ రెడ్డి, హెచ్ఎం పద్మ లత ఉపాధ్యాయులు తదితరులు గ్రామ మాజీ సర్పంచ్ జగన్నాథం, బాల్ దాసులు గ్రామస్తులు ఉమాపతి కొండప్ప అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# సరైన టైమ్ కి బస్సులు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్న విద్యార్థులు

గద్వాల డిపో సూపర్ డెంట్ పాండయ్య కి పిడిఎస్ యు ఆధ్వర్యంలో వినతి పత్రం

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 11:** సోమవారం గద్వాల్ డిపో మేనేజర్ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు అనంతరం వారు మాట్లాడుతూ,సరైన టైమ్ కు బస్సులు లేకపోవడంతో విద్యార్థులు సమస్యలు ఎదుర్కోవడం జరుగుతుంది కాబట్టి గద్వాల్ జిల్లాకు బస్సుల సంఖ్యను పెంచండి. విద్యార్థులకు బస్సు లేక ప్రైవేట్ ఆటోలను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది గద్వాల్ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు గద్వాల జిల్లా కేంద్రానికి రావాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని గద్వాల ప్రాంతానికి రావలసిన పరిస్థితి ఏర్పడింది.విద్యార్థులకు సమయానికి అనుకూలంగా బస్సుల సంఖ్యను పెంచాలి మరియు విద్యార్థుల సంఖ్య ఆధారంగా కొత్త బస్సు సర్వీస్ లను ఏర్పాటు చేయాలి. విద్యార్థులకు బస్సులు ఆపకుండా నిర్లక్ష్యం వహిస్తున్న డ్రైవర్ల పై చర్యలు తీసుకోవాలి, జనాలు ఎక్కువ ఉన్నారని విద్యార్థులకు ఐజా నుంచి గద్వాల కొచ్చే విద్యార్థులకు బస్సులు ఆపకుండా ఉదయం బస్సు డ్రైవర్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు అని అన్నారు.గద్వాల్ నుండి



రాయిచూర్ కు బస్సులు సరిపోవడం లేదని విద్యార్థులు నానా అవస్థలకు గురికావడం జరుగుతుంది కావున రాయచూర్ టు గద్వాలకు ప్రత్యేకంగా విద్యార్థుల సమయానికి బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు దానయ్య, తెలంగాణ ప్రజాఫంట్ నాగన్న,పిడిఎస్ యు విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర రెడ్డి, అరవింద్,రాకేష్,రాజేష్, శివ,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఐడిబిఐ బ్యాంకును ప్రైవేటీకరణ చేయాలని కేంద్రం చూస్తుంది



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 11:గద్వాల జిల్లా కేంద్రములో ఉన్నటువంటి** ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీసు ఆవరణలో లంచ్ ఓవర్ డెమోన్ స్ట్రేషన్స్ జరిగాయి.ఈకార్యక్రమంలో బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు పాల్గొని మాట్లాడుతూ ఆర్థిక స్థిరత్వానికి ఆనవాళ్లు ప్రభుత్వ రంగ బ్యాంకులు ఐడిబిఐ బ్యాంకును ఎలాగైనా ప్రైవేట్ పరం చేయాలని కేంద్ర ప్రభుత్వం శతవిధాల ప్రయత్నిస్తున్న సాంకేతాలున్నాయి,అన్ని రకాల మాధ్యమాల ద్వారా ఈ సమాచారం ఇప్పటికే ప్రచారంలోకి వచ్చింది కేంద్ర ప్రభుత్వము ఐడిబిఐలో 45.48% వాటాలను తమ వద్ద ఉంచుకొని 49.24 ఐడిబిఐ వాటాలను గతంలోనే ఎల్ఐసి చేత కొనిపించింది.ఆ విధంగా ఐడిబిఐ బ్యాంకు ప్రభుత్వ రంగ బ్యాంకు హోదాను కోల్పోవడమే కాకుండా ఎల్ఐసి కి కూడా సొంతం కాలేదు.51 శాతం వాటాదారు దాదాపు 60 శాతం తగ్గించేందుకు రంగం సిద్ధమైందని అనేక వార్తా పత్రికల ద్వారా స్పష్టమైంది. ఈ వార్తలు సహజంగానే కలవర పెడుతున్నాయి. ఎందుకంటే ఎల్ఐసి మేజర్ వాటాదారైన తర్వాత ఐడిబిఐ గతం కన్నా ఎక్కువ లాభాలను ఆర్జిస్తూ వస్తున్నది.దీనిని నిరసిస్తూ ఐడిబిఐ బ్యాంకు ఉద్యోగులు ఆగస్టు 11న ఒకరోజు సమ్మెకు కూడా పిలుపునివ్వడం జరిగింది.భారతదేశ ఆర్థిక విశిష్టత ఏమంటే, ప్రైవేటు రంగ బ్యాంకుల కన్నా ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరు బేసిక్ గా ఉండటం ఈ మధ్యకాలంలో రాణి బాకీలు ప్రైవేటు రంగ బ్యాంకుల్లో మరిన్ని పెరిగిపోతున్నాయి. ఐడిబిఐ బ్యాంక్ 1964 లో ఆర్బిఐ నుండి వేరు చేసి ఆర్థిక అభివృద్ధి సంస్థగా ఏర్పరిచారు. 2005 లో ఐడిబిఐ ను ఐడిబిఐ బ్యాంకులో మిగితం చేశారు అయితే యజమాన్యం నిర్వహణ లోపాల కారణంగా ఐడిబిఐ బ్యాంకు కాస్త చిక్కుల్లో పడిన మాట వాస్తవమే,ఇప్పుడు ఐడిబిఐ బ్యాంకు కూడా ప్రైవేట్ కరించాలన్న సంకేతాలు స్పష్టంగా ఉన్నది.2017 లో ఐడిబిఐ కార్యకలాపాల మీద బ్యాంకింగ్ నియంత్రణ వ్యవస్థ ఆర్బిఐ ప్రాంతి కరెక్టీవ్ యాక్షన్ కింద కొన్ని అంశాలు విధించింది. 8 ఏళ్ల క్రితం ఐడిబిఐ బ్యాంకులో 49.24% వాటాలను ఎల్ఐసి చేతికిచ్చుకున్నప్పుడు అప్పుల్లో మునిగిపోతున్న ఐడిబిఐ బ్యాంకు ఎలా కొంటారని ఎల్ఐసి సంస్థ పై విమర్శల వర్షం కురిపించింది. ఈ అంశాన్ని అడ్డుపెట్టుకొని ఎల్ఐసి సమస్యను ప్రైవేటుపరం చేయాలని కూడా అనేకమంది కుహన ఆర్థికవేత్తలు అక్కస్సు వెళ్లగక్కారు. అయితే ఎల్ఐసి యాజమాన్యం సరైన నిర్ణయాన్ని రంగాలే కాకుండా సంఘాలు కూడా ఆహ్వానించాయి ఐడిబిఐ బ్యాంకుకు దాదాపు 2100 శాఖలు ఉన్నాయి.వీటి ద్వారా ఎల్ఐసి బ్యాంకు సైన్స్ కార్యకర్తలు మరింత మెరుగుగా నిర్వహించబడతాయని బ్యాంకింగ్ రంగంలో కాలుమవుతందుకు ఇది మంచి అవకాశం అని అందరు భావించారు. అయితే ఐడిబిఐ బ్యాంక్ యజమానాన్ని ఎల్ఐసి చేపట్టిన తర్వాత ఐడిబిఐ బ్యాంకులో అనేక సానుకూల మార్పులు చోటు చేసుకున్నాయి. గత మూడు ఏళ్లలో ఐడిబిఐ బ్యాంక్ 30 వేల కోట్ల రూపాయల నిర్వహణ లాభాలు సాధించింది. ఏడాది మార్చి 2025 క్వార్టర్ నాటికి ఐడిబిఐ బ్యాంకు లాభాలు 76306 కోట్ల చేరుకున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ 25 చివరి నాటికి 209 కోట్లు నికర లాభం ఐడిబిఐ బ్యాంకు సాధించింది 8000 క్రితం వేల కోల నష్టం లో మూటగట్టుకున్న ఐడిబిఐ బ్యాంక్ లాభాల బాట పట్టి నేడు నాలుగు లక్షల కోట్లు రిజర్వు కలిగి ఉంది. అనేక లిస్టింగ్ కంపెనీలు బ్యాంకులు పేకామెడల కూలిపోతుంటే చక్కటి యజమాన్య పద్ధతుల ద్వారా లిస్టింగ్ బ్యాంక్ అయినా ఐడిబిఐ బ్యాంక్ లాభాల బాట పట్టించడం ఆహ్వానించదగ్గ విషయం అని బంగి రంగారావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర మల్లికార్జున్ నర్సింగ్, శశాంక్, శివశంకర్, పద్మావతి,కృష్ణ చైతన్య, మనీష్, లక్ష్మీకాంత్, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# అధికారులు పిల్లి గుండ్ల కాలనీలో పర్యటించాల్లి

డాక్టర్ ప్రేమ్ కుమార్



**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 11 :**జోగులాంబ గద్వాల జిల్లాలోని పిల్లి గుండ్ల కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి కాబట్టి అధికారులు పర్యటించి అక్కడ ఉన్నటువంటి సమస్యలను తీర్చాలి. రైల్వే రోడ్డు వర్క్ నిర్మాణం జరుగుతున్న కారణముగా రోడ్డు అస్తవ్యస్తం ఉంది కాలనీ విద్యార్థులు చదువుకు గద్వాలలోకి రావాలన్న చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు,విద్యుత్ సరఫరా మంచి నీటి సరఫరా సరిగా లేనందువల్ల వారి జీవనం దుర్భారంగా మారింది అక్కడ ఉన్న విద్యార్థులు చదువు మధ్యలో ఆపేసే పరిస్థితి వస్తుంది.రవాణా సౌకర్యం సరిగా లేనందువల్ల గద్వాల పట్టణంలో కోట బురుజు శిథిలావస్థలో ఉన్నందున అక్కడ కూడ పర్యటించి ఆ ప్రజలకు పునరావాసం కల్పించవాల్సిందిగ కోరుతున్నాం.ఈ సమస్యలు దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ కాలనీ లో పర్యటించి సమస్యలు పరిష్కరించవలసిందిగా కోరుతున్నామని ప్రజా వాణిలో వినతి పత్రం సమర్పించారు సామాజిక విప్లవకారుడు డాక్టర్ ప్రేమ్ కుమార్ అన్నారు.

# గ్రీవెన్స్ డే ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కార మార్గం

జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) ఆగస్టు 11:** జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతి సోమవారం నాడు నిర్వహించబడుతున్న గ్రీవెన్స్ డే కార్యక్రమం ప్రజలకు న్యాయం అందించే దిశగా నిలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా వివిధ మండల గ్రామాల ప్రజల నుండి 13 ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. జానకి ప్రతి ఫిర్యాదును సవివరంగా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్ లో సంప్రదించి బాధితులకు వేగవంతమైన, న్యాయబద్ధ పరిష్కారాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పౌరుల సమస్యలను ప్రాధాన్యతతో విని మర్యాదపూర్వకంగా స్పందించడం పోలీస్ శాఖ కర్తవ్యం. ప్రతి ఫిర్యాదు ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కార స్థితిని క్రమం తప్పకుండా పరిష్కార మార్గం చేయాలని అన్నారు. అవసరమైతే రంగంలోకి వచ్చి పరిశీలించేందుకు మా సిబ్బంది సిద్ధంగా ఉన్నారని అన్నారు. బాధితులకు త్వరిత న్యాయం అందించడమే మా లక్ష్యం అని తెలిపారు.గ్రీవెన్స్ డే వేదిక ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడమే కాక. వాటిని వేగంగా పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ యంత్రాంగం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఫిర్యాదారులు తదితరులు పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**మద్దూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**మద్దూర్ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్**



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు11:ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం మద్దూరు కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రికి వచ్చే ఔట్ పేషంట్ ల వివరాలను రిసెప్షన్ లో రిజిస్టర్ ను చూసి తెలుసుకున్నారు.చిన్న పిల్లల వార్డుకు వెళ్ళి రోజుకు ఎంతమంది చిన్నారులు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని చిన్న పిల్లల వైద్య నిపుణుడు క్రాంతి కిరణ్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల కంటే అధికంగా మరి కొన్ని పడకలతో చికిత్స అందించాల్సిన అవసరం ఉందని ఆర్ఎంఓ పావని, వైద్యుడు క్రాంతి కిరణ్ కలెక్టర్ కు తెలపగా, స్పందించిన కలెక్టర్ పక్కనే ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని 5 పడకలను వినియోగించుకోవాలని సూచించారు. ఆస్పత్రికి అవసరమైన స్టాఫ్, ఇతర వైద్య పరికరాల జాబితా ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని, త్వరలో మంజూరు అయ్యే అవకాశం ఉందని కలెక్టర్ చెప్పారు.ఎక్కువగా చిన్న పిల్లల కు జ్వరాలు వస్తున్నాయని,వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. అయితే ఆస్పత్రికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొంత ఆటంకం ఏర్పడుతోందని ఆర్ఎంవో తెలపగా వెంటనే మరమ్మతు చేయించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.ఆస్పత్రికి జనరేటర్ కూడా మంజూరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఒకరిద్దరు రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ మద్దూరు మండల కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకుల బాలికల పాఠశాలను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఆ పాఠశాలలోని 8 వ తరగతి గదికి వెళ్ళి అల్పాహారం ఏం ఇచ్చారని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత పాఠశాల వంటగది కి వెళ్ళి మెనూ బోర్డును పరిశీలించారు.మెనూ ను క్రమం తప్పకుండా అమలు చేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు.మెస్ కమిటీ విద్యార్థినుల తో మాట్లాడారు. రోజు భోజనం ఎలా ఉంటుందని, అందరూ అల్పాహారం భోజనానికి ముందు చేతులను శుభ్రంగా కడుగుతున్నారా ? లేదా అని తెలుసుకున్నారు. పాఠశాలలో ఎవరైనా అనారోగ్యంతో బాధ పడుతున్నారా ? అని ప్రశ్నించగా, కేవలం ఒక విద్యార్థిని మాత్రమే చిన్నపాటి రుగ్మత తో ఉందని, ప్రస్తుతానికి బాగానే ఉందని ఏ ఎన్ ఎం తెలిపారు. పాఠశాలలో సిక్ రూమ్ ఉందా అని కలెక్టర్ ఆరా తీశారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని ఆమె అడగడంతో ఏమీ లేవని ప్రిన్సిపల్ తెలిపారు. ఏది ఏమైనా ప్రస్తుత సీజనల్ వ్యాధుల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పాఠశాల ను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పక్కనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రి ఉందని, ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ఆస్పత్రికి తీసుకువెళ్ళి చికిత్స చేయించాలన్నారు. పాఠశాలలో ఒక్క మలేరియా, డెంగ్యూ కేసు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాల, పరిసరాలను క్రమం తప్పకుండా శుభ్రం చేయించి, పాఠశాల పరిసరాల చుట్టూ దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని మున్సిపల్ అధికారిని ఆమె ఆదేశించారు. అలాగే పాఠశాల కు సంబంధించి మరో అద్దె భవనంలో ఉంటున్న విద్యార్థినులు భోజనానికి ఇక్కడికి వచ్చేటప్పుడు చెప్పులు లేకుండా రావద్దని,వారిని తీసుకువచ్చేటప్పుడు టీచర్లు జాగ్రత్తగా ఉండాలన్నారు. విద్యార్థినిలు వచ్చి వెళ్లే దారిలోనూ విష పురుగులు తిరగకుండా ఆ దారిని శుభ్రం చేయించాలని మున్సిపల్ అధికారికి సూచించారు. వంట గది పక్కనే ఉన్న 9 వ తరగతి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా కార్యక్రమం లేదా అని ప్రశ్నించారు. ఇక్కడి విద్యార్థినులకు లేవని ప్రిన్సిపల్ తెలిపారు. పాఠశాల రెండు భవనాలలో మొత్తం ఎంతమంది విద్యార్థినులు ఉన్నారని కలెక్టర్ ప్రశ్నించగా ఒక భవనంలో 360, మరో భవనంలో 168 మంది విద్యార్థినులు ఉండి చదువుకుంటున్నారని ప్రిన్సిపల్ తెలపగా రోడ్డు అవతలి వైపు భవనంలో ఉన్న 168 మంది విద్యార్థినులను రేనివట్ల వెళ్ళే మార్గంలోని పాఠశాల భవనం ముందు ఉన్న మరో అద్దె భవనంలో కి మార్చాలని అప్పుడు రెండు భవనాలు ఎదురెదుగా ఉంటాయని, విద్యార్థినులు దూరం నడిచి వెళ్ళే ఆస్కారం ఉండదని కలెక్టర్ తెలిపారు.గురుకుల పాఠశాల నిబంధనలు ఎలా ఉన్నాయో చూసి కొత్త భవనంలోకి విద్యార్థినులను మార్చాలని ఆమె సూచించారు.రెండు వేర్వేరు భవనాలలో ఉండి, అక్కడి నుంచి ఇక్కడికి విద్యార్థినులు వచ్చి వెళ్లి ఇబ్బందులు పడే కంటే ఒకే చోట ఉన్న వేర్వేరు భవనాలలో ఉండటం మంచిదని కలెక్టర్ తెలుపుతూ వీలైనంత త్వరగా కొత్త భవనంలోకి మార్చాలని ఆమె ఆదేశించారు.

# విద్యార్థులకు నులి పురుగు మాత్రలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..




**దేవరకద్ర ఆగస్టు 11 ప్రజా జ్యోతి** బాల బాలికల్లో నులి పురుగుల సమస్య నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతి ఏటా అల్బెండజోల్ మాత్రలు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పాఠశాలలో నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్వహించిన ఆల్బెండజోల్ టాబ్లెట్ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం రెండు విడతల్లో నులి పురుగు నివారణ మాత్రలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, పాఠశాలల్లోని పిల్లలందరికీ ఆల్బెండాజోల్ మాత్రలను అందించనున్నామని ఆయన తెలిపారు. అనంతరం దేవరకద్ర పట్టణంలో కౌకుంట్ల నాగయ్య కిరాణం అండ్ జనరల్ స్టోర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు ఉపాధ్యాయులువిద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లా ప్రజావాణికి 22ఫిర్యాదులు

**ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం**

**ఖాజీపూర్ గ్రామానికి చెందిన శంకరప్ప 16.06.2025 నా ప్రజావాణి లో దరఖాస్తు చేసిన కూడా ఇప్పటివరకు పరిష్కారం కాలేదు. దయచేసి జిల్లా కలెక్టర్ స్పందించి సమస్య తీర్చాలని రైతు ఆవేదన**



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు11:**ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 22 దరఖాస్తులు ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ కలెక్టర్ సిక్త పట్నాయక్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్ శ్రీను ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలి

**:జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు**




**గద్వాల ఆగస్టు11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**ప్రజా సమస్యల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వచ్చిన ప్రతి ఫిర్యాదు పై తక్షణమే స్పందించి చట్ట ప్రకారం పరిష్కరించే విధంగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు తెలియజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు డి.ఎస్పీ,సర్కిల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ జిల్లా నలుమూలల నుండి వచ్చిన 12 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉన్నతా ధికారులతో పాటు పోలీస్ స్టేషన్ ల ఎస్ హెచ్ ఓ లకు ఫోన్ ద్వారా ఆదేశాలిచ్చి ప్రజా సమస్యలనకు సిబ్బందిని కేటాయించి త్వరితగతిన సమస్యల పరిష్కరించే దిశగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పిర్యాదుల పై ఎలాంటి అలసత్వం చూపకూడదని,ఆయా కేసులలో
చేసిన పురోగతిని బాధితులకు
తెలియజేయాలనీ అన్నారు.సోమవారం వచ్చిన పిర్యాదులలో భూ వివాదాలకు సంబంధించి -07,కుటుంబ తగాదాలకు సంబంధించి -03,ఇతర అంశాలకు సంబంధించి 02 పిర్యాదులు రావడం జరిగింది.

# జిల్లా కలెక్టర్ తక్షణ స్పందన.. వృద్ధురాలికి స్వాంతన



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి ఆగస్టు11:కొడుకు** కోడలు ఉన్నా...నిరాదరణకు గురై నడవలేని స్థితిలో ఓ వృద్ధురాలు తనకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరడానికి కలెక్టరేట్ కు వచ్చి పడుతున్న ఇబ్బందిని కళ్ళారా చూసిన జిల్లా పాలనాధికారిని తక్షణం స్పందించారు.వృద్ధురాలి దీనస్థితిని విని పాలనాధికారి చలించారు. వృద్ధురాలి బాగోగులు చూడని ఆమె కొడుకుపై చర్య కు ఉపక్రమించారు.నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో ప్రతీ వారం మాదిరిగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతోంది. ప్రజావాణి గదిలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరిస్తున్నారు. అయితే నారాయణ పేట పట్టణానికి చెందిన రుక్మిణి (54) అనే వృద్ధురాలు నడవలేని స్థితిలో తన ఇద్దరు కూతుర్ల సాయంతో కలెక్టరేట్ మెట్లు ఎక్కడానికి ఎంతో ప్రయాస పడుతోంది. ఉదయం మద్దూరు సీ హెచ్ సీ ని ఆకస్మిక తనిఖీ చేసి అప్పుడే కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తన వాహనంలో నుంచే వృద్ధురాలు రుక్మిణి మెట్లు ఎక్కడానికి పడుతున్న ఇబ్బందిని చూసి వెంటనే తన వాహనం దిగి నేరుగా స్వయంగా తానే రుక్మిణి వద్దకు వెళ్ళి ఆమె సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. తన కొడుకు, కోడలు తనను చూసుకోవడం లేదని, చనిపోయిన తన భర్త ఉద్యోగం పొందిన కొడుకు తనకు తిండి పెట్టడం లేదని, కోడలు సైతం సూటి పోటీ మాట్లాడుతోందని, నడవలేని ( షుగర్, నడుం సంబంధిత వ్యాధి వల్ల) తనను ఇక్కడే అత్తగారింట్లో ఉంటున్న తన పెద్ద కూతురు వద్ద తన కొడుకు వదిలి వెళ్ళాడని, ఎలాగైనా తనకు న్యాయం చేసి ఆదుకోవాలని వృద్ధురాలు రుక్మిణి కలెక్టర్ తో మొర పెట్టుకుంది. వెంటనే స్పందించిన కలెక్టర్ సిక్తా పట్నాయక్ వృద్ధురాలి కోసం వీల్ చైర్ తెప్పించి తక్షణ రక్షణ కోసం సఖీ కేంద్రంలో రుక్మిణిని చేర్పించి, రుక్మిణి కొడుకు పై తగిన చర్య తీసుకునేందుకు ఆర్డీఓ రామచందర్ ను విచారణ కు ఆదేశించింది.

# నులిపురుగుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



– జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** పిల్లలకు శరీరంలో ఏర్పడే నులిపురుగులు రక్తహీనతకు కారణమవుతాయని, కాబట్టి వాటి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం సందర్భంగా స్థానిక మరికుంటలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు (ఆల్బెండజోల్) తినిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరూ తినడానికి ముందు తర్వాత పరిశుభ్రంగా చేతులను కడుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు చేతులు కడుక్కోకుండా అపరిశుభ్రతతో భోజనం చేస్తే క్రిములు శరీరంలోకి వెళ్లి నులిపురుగులు తయారవుతాయని చెప్పారు. అదేవిధంగా, పిల్లలు మట్టిలో ఆడడం, ఆ తర్వాత నేరుగా తినడం వల్ల శరీరంలో నులిపురుగులు తయారవుతాయని వివరించారు. ఈ పురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత ఏర్పడుతుందని తెలిపారు. దీనివల్ల పిల్లలు భుజించిన ఆహారం ఒంటికి పట్టకపోవడం, సరైన ఎదుగుదల ఉండకపోవడం, తరచూ అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఒకటి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు తప్పకుండా తినిపించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఒక మాత్రని నమిలి మింగాలని కలెక్టర్ సూచించారు. స్వయంగా కొంతమంది విద్యార్థులకు కలెక్టర్ ఆల్బెండజోలు మాత్రమే తినిపించారు. పరిశుభ్రత పాటించడం ద్వారా వీటిని దూరం చేయవచ్చని సూచించారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థుల కోసం వారి బంగారు భవిష్యత్తు కోసం ఎన్నో సదుపాయాలు కల్పించడమే కాకుండా వాటికోసం ఎంతో ఖర్చు చేస్తుందని చెప్పారు. కాబట్టి విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి రాష్ట్రానికి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ పాఠశాల నుంచి ఎవరైనా ఐఐటీలో సీటు సంపాదిస్తే వారిని ఇంటికి ఆహ్వానించి వారితో కలిసి భోజనం చేస్తానని కలెక్టర్ ప్రోత్సహించారు. ఎరువుల కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలి జిల్లాలో ఎరువుల కొరత లేకుండా ప్రమతంగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాతకోటలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వకు సంబంధించి బోర్డును పరిశీలించారు. సేల్ రిజిస్టర్ను, స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేసి అవసరమైనంతవరకే రైతులకి యూరియా బస్తాలను విక్రయించాలని, అదనంగా విక్రయించవద్దని సూచించారు. రైతులకు అనుకూలంగా యూరియా నిలువకు సంబంధించిన బోర్డు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచాలని కొరత లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, డిజిసిఓ సుబ్బలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, ఇతర వైద్యాధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్య మండలి ఆద్వర్యంలో"దేశ భక్తి చాటుదాం"సాంస్కృతిక పోటీలు



**గద్వాల ఆగస్టు11(ప్రజా జ్యోతి ప్రతినిధి):**79వ, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశభక్తిని చాటుదాం అనే నినాదంతో గద్వాలలో ప్రజానాట్యమండలి అన్ని పాఠశాలలకు కలిపి సంయుక్తంగా పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గద్వాల శ్రీ చైతన్య టెక్నో పాఠశాల పదవ తరగతి విద్యార్థిని స్పందన పాటల పోటీలలో ద్వితీయ బహుమతి గెలుచుకున్నది. గద్వాలలోని బాల భవన్ లో బహుమతుల ప్రధానోత్సవానికి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి గద్వాల శాసనసభ్యులు కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా షీల్డ్ బహుకరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ విజయరత్నం, హై స్కూల్ డీన్ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం,విద్యార్థినిని అభినందించడం జరిగింది.

## మాజీ మూడ డైరెక్టర్ గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే..



**దేవరకద్ర ఆగస్టు 11 ప్రజాజ్యోతి** మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మూడ డైరెక్టర్ కర్ణం రాజు కు సంబంధించి సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన నూతన గృహప్రవేశ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు. తదుపరి ఆలను రాజు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ



**(ప్రజా జ్యోతి)/ 11/ఆగస్టు 2025** కృష్ణా మండల్ పరిధిలోని జాతీయ నులి పురుగుల నివారణ పక్షోత్సాలలో భాగంగా ఆరోగ్య సిబ్బంది మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముడుమాల యందు నేడు 1 నుండి 5వ తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, సమక్షంలో యం యల్ హెచ్ పి శృతి మరియు ఆశ కార్యకర్త పద్మమ్మ నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసి పర్యవేక్షించారు. ఈ కల్పించారు. అదేవిధంగా మాత్రల యొక్క ఉపయోగం గురించి వివరించారు. మాత్రల పంపిణీ అనంతరం దాదాపు ఒక గంట సమయం వరకు విద్యార్థులను పరిశీలించారు. ఎవరికి ఏలాంటి ఇబ్బంది ఏర్పడలేదు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్, ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్, ఆస్మా నిషాత్, జ్యోతి, పద్మావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** 1-19 సంవత్సరాల వయసున్న పిల్లల్లో నులి పురుగుల నివారణకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా గాంధీ రోడ్డులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల, ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలు వేస్తున్నట్లు తెలిపారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాలలో సంవత్సరాల లోపు 2,54,210 మంది పిల్లలకు మాత్రలు వేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. 11వ తేదీన ఏదేని కారణాలతో మాత్రలు వేయని పిల్లలకు ఈ నెల 18వ తేదీన మాప్ అప్ డే ఉంటుందని, ఆ రోజు తప్పనిసరి మాత్రలు వేయాలని సూచించారు. మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు పడొద్దని తెలిపారు. మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులకు మాత్రలు వేయాలనీ, 1 సంవత్సరం నుండి 2



సంవత్సరాల వారికి సగం మాత్ర, రెండు సంవత్సరాలు ఆ పైబడిన వారికి పూర్తి మాత్ర నమిలి మింగించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం పట్టణంలోని శివశక్తి నగర్ వార్డ్ నెంబర్ 23 లోనీ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి పరిసరాలలో గడ్డి, చెత్తాచెదారం వెంటనే తొలగించాలని, పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసారా అని అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందించే గుడ్లను సరిగ్గా ఉడికించాలని, గుడ్డు పై పొట్టును వైట్ లేయర్ పోకుండా తొలగించాలని అంగన్వాడి టీచర్ ను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె కృష్ణ, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిణి డా పద్మజ, తదితరులు పాల్గొన్నారు

# పాత విధానంలోనే గురుకులాల సరుకుల టెండర్లు కొనసాగించాలి

- ప్రజావాణిలో పిర్యాదు చేసిన టెండర్ దారులు

**వనపర్తి టౌన్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** 2025-2026 విద్య సంవత్సరానికి కూరగాయలు, కోడిగుడ్లు మటన్ ప్రొవిజన్స్ సరఫరాలో ప్రభుత్వం కొత్త విధానం అనుసరిస్తుండడంతో సోమవారం టెండర్ దారులు ప్రజావాణిలో కలెక్టర్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా గురుకులాలో కష్ట నష్టాలకు ఓర్చుకొని అన్ని రకాల సరుకులు అందజేశామని తెలిపారు. ఇప్పటికి ఇంకా నాలుగు నెలల నుండి మాకు ఎటువంటి బిల్లులు ప్రభుత్వం చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త టెండర్లో సరికొత్త నియామలు పెట్టి మమ్మల్ని తప్పించాలని ప్రభుత్వం చూస్తుందని మండిపడ్డారు. సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు కాకుండా యధావిధిగా గత సంవత్సరం విదంగా సరుకులు తీసుకునే విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త టెండర్లో కోడిగుడ్లు టెండర్ మార్చి



పాత టెండర్ విధానం కొనసాగించాలని కోరారు. పాత టెండర్ విధానాన్ని అనుసరించే వరకు నేటి నుండి అన్ని గురుకులాలలో కూరగాయలు, పండ్లు, కోడిగుడ్లు, చికెన్, మటన్, ప్రొవిజన్స్, క్యాటరింగ్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెండర్ దారులు రామాంజనేయులు, చందు టెండర్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలి

శ్రీ చైతన్య,న్యూ గీతాంజలి ప్రైవేట్ హైస్కూలను రద్దు చేయాలి

ఐజ మండల ఎంఈఓ కి ఫిర్యాదు

కురువ పల్లయ్య

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 11:** ప్రైవేటు స్కూల్ అనుమతులు రద్దు చేయాలి,అలంపూర్ నియోజకవర్గ ఐజ మున్సిపాలిటీలో ఎంఈఓ ని కలిసి ఫిర్యాదు చేసిన గద్వాల జిల్లా బిఆర్ఎస్వి కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అనంతరం పాలయ్య మాట్లాడుతూ ఐజాలో ఉన్నటువంటి న్యూ గీతాంజలి,శ్రీ చైతన్య ప్రైవేట్ హై స్కూల్ కు సంబంధించి ఒక చోట అనుమతి తీసుకొని ఇంకోచోట స్కూల్స్ ను నిర్మించి నిర్వహిస్తున్నారు. రెండు స్కూల కు సంబంధించి విద్యా చట్టంకు విరుద్ధంగా భూమి పరిమిషన్, బిల్డింగ్ పర్మిషన్ వేర్వేరుగా అనుమతి పొంది అధికారులను తప్పుదోవ పట్టించి చాలా కాలం నుండి స్కూల్స్ నిర్వహిస్తున్నారు.కావున ఈ



రెండు స్కూల్స్ ను భూ సంబంధిత అనుమతి ఉల్లంఘన పై విచారణ చేపట్టి తక్షణమే స్కూల్ గుర్తింపులను రద్దు చేయాలి.ఈ విషయంపై దర్యాప్తు చేయించి వాస్తవాలు రికార్డులలో నిర్ధారించాలి భూమి బిల్డింగు పర్మిట్ వివరాలను పోల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.తక్షణమే పై రెండు స్కూల్స్ యొక్క అనుమతులు రద్దుచేసి యాజమాన్యంపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.ఈ రెండు స్కూల్లకు సంబంధించిన ఫైర్ సేఫ్టీగాని ప్లేగ్రౌండ్ గానీ లేవు.అయినా విద్య చట్టంకు విరుద్ధంగా ఈ స్కూల్స్ ను నిర్వహిస్తున్నారు తక్షణమే వీటి అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి టౌన్ మాజీ ప్రెసిడెంట్ కురువ వీరేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

- ప్రజావాణికి 76 ఫిర్యాదులు



**మహబూబ్ నగర్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 76 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి సి.ఈ.ఓ. వెంకట రెడ్డి, అర్.డి.ఓ నవీన్, గృహ నిర్మాణ పి.డి.వైద్యం భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే సహించేది లేదు

- దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బీజేపీ
- నేడు దొంగ ఓట్లను తొలగించమంటే అరెస్టులు చేయడం దుర్మాగం
- మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**వనపర్తి టౌన్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** దొంగ ఓట్లను ప్రోత్సహిస్తూ ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తుందని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దుయ్య బట్టారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం అహర్నిశలు పరితపించే తమ నాయకులపై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ మోడీ శవయాత్ర దిష్టిబొమ్మ దహనం చేస్తూ పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధిని ప్రదర్శించిందని పేర్కొన్నారు. గత పది రోజుల క్రితం దేశంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదయి ఉన్నాయని వాటిని తొలగించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే అందుకు స్పందించిన బిజెపి ప్రభుత్వం ఆధారాలతో నిరూపించాలని నోటీసులు జారీ చేసిందన్నారు. అందుకు సానుకూలంగా స్పందించిన రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్ల జాబితాలు బహిర్గతం చేశారన్నారు. వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీని ప్రియాంక గాంధీని అరెస్టు చేయడం బిజెపి దుర్మార్గపు పాలన చాటి చెబుతుందన్నారు. ప్రతిపక్షాల మద్దతుతో గద్దినెక్కిన బిజెపి పార్టీకి ఇదే చివరి అవకాశమని రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పనిచేసే వారు ఉంటేనే.... విరాళాలు వస్తాయి..

**రాష్ట్ర మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**

జడ్చర్ల, ఆగస్టు 11, (ప్రజా జ్యోతి)బీ ఆలయ కమిటీ ఉండి పనిచేసే వారు ఉంటేనే ఆలయ అభివృద్ధికి విరాళాలు వస్తాయని రాష్ట్ర మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల మండలం ఆల్వాల్ పల్లి గ్రామ సమీపంలోని మీనాంబరం వాగు వద్ద ఉన్న పరిషవేదీశ్వర ఆలయానికి చేరుకొని ఆలయ ముఖ ద్వారా గాలిగోపురం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం శివలింగాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి పనులు తన హయాంలోనే మొదలయ్యాయని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కి ఎంతో ఉద్యమ చరిత్ర ఉన్నదని అలాంటి ఉద్యమ చరిత్ర కలిగిన పార్టీ మరి ఇతర పార్టీలో విలీనం కాబోదని, ఎవరు కూడా సందేశించవలసిన అవసరం లేదని అన్నారు. ఇటీవల ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీని వీడిన సంగతి అందరికీ తెలిసిందేనని, భవిష్యత్తు లేని పార్టీకి వెళ్లాడని



ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు అభిమన్యు రెడ్డి, శ్రీ పరిషవేదీశ్వర దేవాలయ అధ్యక్షుడు బోడ గోపాల్, జడ్చర్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మి, జడ్చర్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పిట్టల మురళి, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, దేవా, బారాస నాయకులు పోలాది రామ్మోహన్, తొలిముడా డైరెక్టర్ శ్రీకాంత్, కరాటే శ్రీను, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దంత సంరక్షణ సరిగ్గా చేసుకుంటే వ్యాధులను అరికట్టవచ్చు.

**డాక్టర్ పి మౌనిక**

జడ్చర్ల , ఆగస్టు 11, ప్రజా జ్యోతి బీ జడ్చర్ల పట్టణంలోని న్యూ సన్ రైస్ హై స్కూల్లో సోమవారం పార్థ డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ పి.మౌనిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దంత సంరక్షణపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు రోజుకి రెండుసార్లు బ్రష్ చేసుకోవాలని దంత సంరక్షణ సరిగా చేసుకుంటే వ్యాధులను అరికట్టవచ్చని తెలిపారు అనంతరం డాక్టర్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు దంతాలను చెకప్ చేసి వారికి ఉన్న సమస్యలను వివరించారు. పార్థ డెంటల్‌లి ఆసుపత్రి పిఆర్ఓ బి.మహేష్ మాట్లాడుతూ ప్రతి ఆరు నెలలకు ఒకసారి దంత వైద్యుని సంప్రదించి దంత పరీక్షలు చేయించుకోవాలని పిల్లలు ప్రతిరోజు బీట్రూట్, క్యారెట్, ఆపిల్ వంటి పండ్లను తింటూ ఉండాలని ప్రతి 15 నిమిషాలకు ఒకసారి నీళ్లు తాగుతూ ఉండాలని అలా తాగడం వల్ల మన నోరు శుభ్రంగా ఉంటుందని చెప్పారు. సన్ రైస్ స్కూల్ కరస్పాండెంట్ అయూబ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు




ఆరోగ్యం పై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు క్యాంపు నుంచి వచ్చే విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉచితంగా ఫ్యామిలీ కన్సల్టేషన్ అందుబాటులో ఉంటుందని అంతేకాకుండా క్యాంపు నుంచి వచ్చే వారికి ట్రీట్మెంట్లో డిస్కౌంట్ కూడా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అయుబ్, ప్రిన్సిపల్ కుమార్, పార్థ డెంటల్ ఫ్రంట్ ఆఫీస్ శిరీష, పిఆర్ఓ బి.మహేష్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలి



**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

మహబూబ్ నగర్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) నూతన స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘాలు వృద్ధ సంఘాలు దివ్యాంగుల సంఘాలు మరియు కిశోర బాలిక సంఘాలను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లోని పేద వారిని సంఘంలో చేర్పించాలని, 60 సంవత్సరాలపై పడిన వారు, దివ్యాంగులు, కిశోర బాలికలను గుర్తించి అందరూ సంఘాలలో



చేరేలా వారిని ప్రోత్సహించాలని, వారికి బ్యాంకు ఖాతాలు తెరిపించాలని, బ్యాంకు లింకేజీ చేయాలని, బ్యాంకు ఖాతా తెరవడంలో ఏమైనా సమస్యలు ఉంటే సంబంధిత ఏపీఎం లను సంప్రదించాలని కలెక్టర్ అన్నారు. బ్యాంకు లింకేజ్ వంటివి పూర్తి చేయడంలో జిల్లా వెనకపడకుండ సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలని, ఈ నెల ఆఖరి నాటికి సంఘాలలో చేరేలా చూడాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నరసింహులు, అదనపు డి.ఆర్.డి.ఓ శారద, ఏపీఎం లు, డిపిఎం లు, సీసీ లు, ఓపీ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రవేశాలు పూర్తి చేయాలి



**మహబూబ్ నగర్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రవేశాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయెందిర బోయి అన్నారు. కలెక్టర్ సోమ వారం అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ (ఏ టి సి) ను సందర్శించారు. ఈ సందర్భనలో భవన నిర్మాణ పనులు, యంత్ర సామాగ్రి అమరిక, ఇన్స్టాలేషన్ పనులు మరియు ట్రైనింగ్ కార్యకలాపాలు ను సమీక్షించారు. పరిశీలనలో కొన్ని లోపాలు, సాంకేతిక సమస్యలు గుర్తించిన కలెక్టర్, సంబంధిత శాఖాధికారులు తక్షణ చర్యలు తీసుకొని లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. అదేవిధంగా, ఐ టీ ఐ లు / ఏ.టి.సి లో కొనసాగుతున్న ప్రవేశాల పరిస్థితిని విచారించి, అన్ని సీట్లు ఖాళీ లేకుండా వీలైనంత త్వరగా నింపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ టి సి బాయ్స్, మహబూబ్ నగర్ ప్రిన్సిపల్ బి. శాంతయ్య, ఏ టి సి గర్ల్స్ మహబూబ్ నగర్ ప్రిన్సిపల్ ఎస్. గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సరిపోయేంత ఆహారం మాత్రమే వండి వేడి ఆహారం మాత్రమే వడ్డించాలి

**: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్ ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యార్థులకు అందించే ఆహారం మెనూ ప్రకారం వేడిగా, తాజా కూరగాయలను మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మెట్టుగట్ట వద్ద ఉన్న ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల కళాశాల (పిల్లలమర్రి రోడ్) ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడున్న ఇద్దరు విద్యార్థులతో ముచ్చటిస్తూ ఎలా చదువుతున్నారు? ఏం చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో టీచర్లు పాఠాలు ఎలా చెబుతున్నారు బాగానే చెబుతున్నారా అని విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆర్వో వాటర్ ప్లాంట్, స్టోర్ రూమ్, లైబ్రరీని పరిశీలించిన అనంతరం వంటగదికి వెళ్ళి అక్కడ మధ్యాహ్నం మిగిలిపోయిన అన్నం, కూరగాయలు చూసి కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సరిపోయేంత ఆహారం మాత్రమే వండి వేడి ఆహారం వండకూడదని ఆదేశించారు. కూరగాయలు ఫ్రిడ్జ్ కూరగాయలు తాజాగా లేవని, కూరగాయలు ప్రతి రోజు తెచ్చుకోవాలని, వండిన వంటకాలపై మూతలను మంచిగా మూయాలని, సామాన్లు ఎక్కడ పడితే అక్కడ పెట్టొద్దన,. మీ ఇంట్లో అయితే ఇలానే పెట్టుకుంటారా అని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ఉపయోగించి వారికి భోజనం అందించాలని, తాజా కూరగాయలు, ఆకుకూరలు మాత్రమే ఉపయోగించాలని కలెక్టర్ తెలిపారు.

# జడ్చర్ల నియోజకవర్గ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

గిరి ప్రదర్శన చేసేందుకు సహకరిస్తాం

ప్రజలకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తిని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

రంగనాయక స్వామిని దర్శించుకున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

పూర్వజన్మ సుకృతఫలంగా భావిస్తున్న

శ్రీ రంగనాయక స్వామి దేవాలయం అధ్యక్షుడు కాల్వ రామ్ రెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 11, ప్రజా జ్యోతి బీ** శ్రావణ మాస శుభ సందర్భంగా బాదేపల్లి పెద్ద గుట్టపై వెలసిన శ్రీ రంగనాయక స్వామి వారిని శ్రావణ సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నియోజకవర్గానికి చెందిన ప్రజలంతా ప్రశాంతమైన సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని ఎమ్మెల్యే అన్నారు. రంగనాయక స్వామి ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, గుట్టపై భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహణ కార్యక్రమాలన్నీ ఎంతో చక్కగా చేపట్టడం శుభపరిణామమని నిర్వాహకులను ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం జడ్చర్ల పట్టణంలోని నల్లకుంట మినీ ట్యాంక్ బండ్ పనులను ఇటీవల జిల్లా కలెక్టర్ పున సమీక్షించారని, కాల్వ అవసరమైన చర్యలు తీసుకోనున్నామని అన్నారు. రంగనాయకుల గుట్ట పైకి చేరుకునే రోడ్డు మార్గం సంక్లిష్టంగా ఉందని, అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇలాంటి రోడ్డు నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. పూజా కార్యక్రమానంతరం శ్రీ రంగనాయక స్వామి దేవాలయం అధ్యక్షుడు కాల్వ రామ్ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి



ఈ పుణ్య మహా కార్యంలో పాల్గొంటూ తన వంతు సహకారం అందించుకుంట తనకెంతో ఎంతో అదృష్టం, ఇది ఎన్నో పూర్వజన్మల ఫలితంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నాటకంగా అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత నరసింహులు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజ అలీముద్దీన్, లక్ష్మణ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నిత్యానందం, బాద్మీ రవిశంకర్, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పిసిసి మెంబర్ అశోక్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాద్మీ ధ్రువ, గంట వంశీధర్ రెడ్డి, అనుప కృష్ణయ్య, ఎర్ర ఆనంద్, వంశీకృష్ణ, తుంగ రఘు, పెద్ది బాలకృష్ణ, లక్ష్మమ్మ మాజీ వార్డు సభ్యులు జగదీశ్వరచారి, భాస్కర్ రెడ్డి, కే కృష్ణారావు ఇతర నాయకులు పాల్గొని స్వామివారి దర్శించుకోవడం జరిగింది.

# ఆలయ ముఖ ద్వారా గాలిగోపుర నిర్మాణానికి భూమి పూజ

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల, ఆగస్టు 11, ప్రజా జ్యోతి** బీ పురాతన చరిత్ర కలిగిన పరిషవేధీశ్వరాలయం ముఖ ద్వారా గాలిగోపుర నిర్మాణానికి భూమి పూజ చేయడం ఎంతో ఆనందంగా ఉందని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం జడ్చర్ల మండలం ఆల్వాల్ పల్లి సమీపంలోని మీనాంబరం వాగు వద్ద ఉన్న శ్రీ పరిషవేధీశ్వర ఆలయంలో గాలిగోపురం నిర్మాణానికి భూమి పూజ చేశారు. గతంలో కంటే ఆలయ నిర్మాణం ప్రస్తుతం బ్రహ్మాండంగా ఉందని, ఇదివరకు చేసిన దానికంటే ఇకనుంచి ప్రత్యేక దృష్టి ఉంచి ఆలయ అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో పరుష వేదిశ్వర దేవాలయం అధ్యక్షుడు బోడ గోపాల్, తెలంగాణ నాటకంగా అకాడమీ మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ పుష్పలత నరసింహులు, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజేందర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు చైతన్య చౌహన్, కుమ్మరి రాజు, రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఖాజ అలీముద్దీన్, లక్ష్మణ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నిత్యానందం, బాద్మీ రవిశంకర్, మాజీ సర్పంచ్ బుక్క వెంకటేశం, పిసిసి మెంబర్ అశోక్ యాదవ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాద్మీ ధ్రువ, గంట వంశీధర్ రెడ్డి, వంశి చారి, వడ్డే యాదయ్య, పుట్ట పర్వతాలు, కైలాస్ జవహర్, భాస్కరాచారి, కుమ్మరి దామోదర్, సునీత భద్రప్ప, విష్ణు గౌడ్, బచ్చప్ప, అల్వాన్పల్లి మాజీ సర్పంచులు షఫీ, కాశిరెడ్డి విజయలక్ష్మి, బైరంపల్లి మాజీ సర్పంచ్ లు కాడయ్య, బీరయ్య, కురువగడ్డ పల్లి మాజీ సర్పంచ్ లు సురేందర్ రెడ్డి, వెంకటేశు, నెక్కొండ మాజీ సర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# చిగురిస్తున్న ఆశలు...?

ఈరోజు కొల్లాపూర్ గెస్ట్ హౌస్ దగ్గర శ్రీశైలం 98 జీవో బాధితులు పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను కలిసిన శ్రీశైలం నిర్వాసితులు వివిధ గ్రామాల ముంపు బాధితులు కలిశారు, లి ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు గారికి పూల బోకే అందజేసి శాలువా వేసి సన్మానించారు శ్రీశైలం నిర్వాసితులు



**చిన్నంబావి మండలం, (ప్రజా జ్యోతి) ఆగస్టు 11 సోమవారం** నాడు త్యాగం చేసిన శ్రీశైలం ప్రాజెక్టులో ముంపుకు గురై సర్వస్వం కోల్పోయిన నిర్వాసితులకు నేటికీ కష్టాలు తీరలేదు అని కొల్లాపూర్ నియోజకవర్గం మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం నిర్వాసితులుగా ఉన్న గ్రామాలకు ఏమిస్తే వాళ్ళ ఋణం తీర్చుకోవాలని సూచించారు శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితులకు 98 జీవో ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించవలసి ఉండే కానీ నెరవేరలేదని వారికి కనీసం కొంత మేరకు పంచాయతీ సెక్రెటరీ లేదా లస్కర్ ఉద్యోగాలు ఇవ్వాలని లేకపోతే 55 60 ఎ "మధ్యల గల వయసు ఉన్న వారికి ఒక్కొక్క కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారని అన్నారు 15 రోజుల్లోనే 98 జీవో నిర్వాసితులు మంచి శుభపరిమాణం వింటారని మీ కళ నెరవేర బోతుందని త్వరలో మూడు జిల్లాల కలెక్టర్ తో సమావేశమైన అతి త్వరలోనే సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూస్తానన్నారు నిర్వాసితుల పరిష్కారమయ్యే వరకు నిద్రపోనని అన్నారు మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంలో ఎన్నో కుటుంబాల త్యాగాలున్నాయని ఇప్పటికీ వారి జీవితాల్లో చీకటిని తొలగించి వెలుగులు నింపేందుకు మీ అంటే ఉండి ఉద్యోగాలు వచ్చేవరకు మీ వెన్నంటేనే ఉంటామని మండల నాయకులు 98 జీవో నిర్వాసితులకు అండగా ఉంటామని చిన్నంబావి కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు జంగ,బీచ్ పల్లి యాదవ్ కొత్త, కళ్యాణ్ రామ్ మండల అధ్యక్షుడు శేఖర్ యాదవ్ వడ్డెమాను బిచ్చన్న శ్రీశైలం నిర్వాసితులు డాగోజి గోవిందు ఎస్ శ్రీనివాసులు ఉత్తరా గౌడ్ బీ.శ్రీనివాసులు నటరాజ్ కొత్తకోట కృష్ణ షబ్బీర్ అలీ వడ్డెమాన్ విష్ణు వర్మ రామకృష్ణ మంచాలకట్ట బాలయ్య కృష్ణ కురుమూర్తి రాఘవేంద్ర శెట్టి జెట్ పోల్ శీను మంచాలకట్ట మల్లేశ్వరం సోమశిల చిన్నంబావి దాదాపు మూడు వందల నిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుల

# రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ...



**వెల్దండ (ప్రజా జ్యోతి)ఆగస్టు 11:** వెల్దండ మండల కేంద్రం పెద్దాపూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు బీమా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు గ్రామ ఏ ఈ ఓ గణేష్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాల వయస్సు నుండి 59 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండి, 05.06.2025 నాటికి కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు పొందిన రైతులు 2025 పాలసీ సంవత్సరానికి రైతు భీమా నమోదుకు, సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు మండల వ్యవసాయ అధికారులను 12.08.2025 లోపు సంప్రదించాలని కోరారు. రైతు పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు, రైతు మరియు నామినీ ఆధార్ కార్డుల జిరాక్స్ కాపీలు, నామినీ బ్యాంక్ ఖాతా పాస్ బుక్ జిరాక్స్ కాపీలను దరఖాస్తుకు జతపరచి, రైతులు స్వయంగా లను సంప్రదించాలని కోరారు.

# యూరియా కోసం రైతుల పడిగాపులు

**వచ్చింది 300 బస్తాలు, క్యూలో 400 మంది రైతులు**

**సరి పెట్టలేక తలలు బాదు కుంటున్న అధికారులు**



**నరు ఆగస్టు 11( ప్రజాజ్యోతి )** నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార కేంద్రం వద్ద సోమవారం ఉదయం మండల రైతులు యూరియా బస్తాల కోసం పడిగా పులుకాస్తూ ఉన్నారు, వచ్చింది 300 బస్తాలు అయితే అక్కడికి లో ఉన్నది 400 మంది రైతులు, వచ్చిన బస్తాలను ఎవరికి పంపిణీ చేయాలో అర్థం కాక సంబంధిత అధికారుల కు, తలనొప్పిగా మారింది, ఈ విషయం తెలిసిన ప్రజా జ్యోతి రిపోర్టర్ అక్కడికి వెళ్లిన స్థానిక విలేకరులతో రైతులు మాట్లాడుతూ, ప్రస్తుతం అసలైన సీజన్లో రైతులకు యూరియా అత్యవసరం ప్రతి రైతుకు ఎకరాకు రెండు మూడు సంచులు అవసరం పడు తుండగా ఇక్కడికి చెప్పు నాకు పంపిణీ చేస్తున్నారు అయినా పనికి కూడా అవి సకాలంలో దొరకడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, యూరియా 50 కేజీల బస్తా ఒక్కంటికి 277 రూపాయలు చెల్లించి తీసుకుంటున్నామని తెలిపారు, మూడు రోజుల నుండి క్యూలో ఉండగా సోమవారం ఒక లారీ లోడు అంటే 3 బస్తాలు వచ్చాయని అధికారులు, వాటిని పంపిణీ చేస్తుండగా రైతులు ఎగబడి ఎవరికి దొరుకుతుందో అనే విధంగా తోపులాటలు జరిగాయి దొరికినోడే దొర దొరకనోడు బికారి అన్నట్లుగా ఇక్కడ పరిస్థితి పిఠాపురం ఇచ్చిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు, సంబంధిత వివరణ కోరగా ఇప్పటికీ 15 రోజుల నుండి 11 బస్తాలను రైతులకు అందించడం జరి గింది దన్నారు ప్రస్తుతం, 300 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయి ఇంకా రావాల్సి ఉన్నది రానందువలన సకాలంలో అందించలేమని తెలిపారు

# పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- రాష్ట్రం లోనే అత్యంత సుందరమైన భవనాన్ని ప్రారంభించడం ఆనందకరం
- రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన గనుల శాఖ మంత్రి డాక్టర్ జి వివేక్ వెంకటస్వామి
- అచ్చంపేటలో నూతన మునిసిపల్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన

**రాష్ట్ర కార్మిక, శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి**



**నాగర్ కర్నూల్ ఆగస్ట్ 11( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో 3 కోట్ల రూపాయల ఖర్చుతో అత్యధిక అంగులతో నూతనంగా నిర్మించిన మునిసిపల్ కార్యాలయ భవనాన్ని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ రాజేష్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ లు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ల తో కలిసి రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖల మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధికి కట్టుబడి ఉందని, ప్రజలకు మెరుగైన మునిసిపల్ సేవలు అందించేందుకు ఈ భవనంఉపయోగపడుతుందన్నారు. రాష్ట్రంలోని అత్యంత సుందరమైన భవనాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని, ఇలాంటి మున్సిపాలిటీ భవనాన్ని ఎక్కడ చూడలేదని మంత్రి తెలిపారు. ఇంతటి గొప్ప భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ నిర్మాణానికి ప్రత్యేక కృషి చేయడంతోనే భవనం సుందరంగా రూపుదిద్దుకుందని మంత్రి ఎమ్మెల్యేను అభినందించారు. పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూనే, పట్టణాలు గ్రామాల అభివృద్ధికి బాటలు వేసేలా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో చెత్త సకాలంలో తొలగింపు, కాలువల శు భ్రత, తాగునీటి సరఫరాలో వ్యత్యాసాలు లేకుండా చూసేలా సంబంధిత శాఖల అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి నివాసానికి శుద్ధమైన తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కాలువలు, డ్రెయిన్‌లు క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, ఇబ్బందులు ఎదురవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిత్య పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన మున్సిపల్ కౌన్సిలర్లకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదలు, రైతులు, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, కార్మికులు, తదితర వర్గాల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఇవి సామాజిక, ఆర్థిక ప్రగతికి తోడ్పడుతున్నాయని మంత్రి వివేక్ వెంకటస్వామి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తూన్నామన్నారు. ప్రతి ఒక్కరికి కడుపునిండా తిండి పెట్టాలనే ఉద్దేశంతో ఆహార భద్రత చట్టం తీసుకురావడం జరిగిందని, గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వల్ల నిరుపేదలు కడుపునిండా తిండి తినలేక పోవడానికి గ్రహించి నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. మన రాష్ట్రంలో పండించిన సన్న వడ్లకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడమే కాకుండా ఇక్కడ పండించిన సన్నబియ్యాన్ని ధనవంతుడు తింటున్న విధంగానే పేదలు తినాలన్న ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని వివరించారు. దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా పేదలకు 5 లక్షలతో ఒక్కో ఇంటిని నిర్మిస్తున్నాం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల చొప్పున పేద ప్రజల సొంత ఇంటి కలను రాష్ట్ర ప్రభుత్వం సహకారం చేస్తుందని మంత్రి తెలిపారు. రైతులకు రైతు భరోసా,రుణమాఫీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఇన్చార్జి ఎస్పీ రావుల గిరిధర్, మున్సిపల్ చైర్మన్ జి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మురళి, స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబా ఉర్సు..



**దేవరకద్ర ఆగస్టు 11 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక రైల్వే స్టేషన్ లో సోమవారం రాత్రి హజ్రత్ బాబా సాహెబ్ ఉర్సు ఘనంగా నిర్వహించారు. బాబా కుమారులు ఎలిఫెంట్ ద్వారా పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. ప్రజల గూడా బాబా ఉర్సుకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరప్పయ్య స్వామివారి పల్లకి సేవ..



**దేవరకద్ర ఆగస్టు 11 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో సోమవారం రాత్రి శ్రావణమాసం మూడవ సోమవారం సందర్భంగా స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి వారి పల్లకి సేవ కార్యక్రమాన్ని ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. పల్లకి సేవ కార్యక్రమాన్ని పురవీధుల గుండా నిర్వహించారు. పల్లకి సేవ ముందు భజన మండలి సభ్యులు భక్తితో భజన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన బృందం సభ్యులు డప్పు డోలు సభ్యులు అర్చకులు దేవస్థానం పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం



**కల్వకుర్తి,ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహనాలను కల్వకుర్తి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వేలం నిర్వహిస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకటరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు నల్ల బెల్లం నాటుసార అక్రమ రవాణా చేస్తుండగా పట్టుబడిన వాహనాలను సీ చేసి వేలంలో విక్రయిస్తామని తెలిపారు ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహిస్తామని ఆసక్తి ఉన్నవారు కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.